# బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్
# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ (ఎన్ఎఫ్టిఈ)
# బిఎస్ఎన్ఎల్ ఏటిఎం
# ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ

## 2019 జనవరి 8, 9 తేదీలలో జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరూ పాల్గొనండి!

ప్రియమైన కామ్రేడ్స్,

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు మరియు ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా ఈ క్రింది 12 డిమాండ్స్ కోసం 2019 జనవరి 8,9 తేదీలలో రెండు రోజులు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కేంద్ర ట్రేడ్ యూనియన్లు ఐఎన్టియుసి, ఏఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, టియుసిసి, ఏఐయుటియుసి, సేవా (సెల్ఫ్ ఎంప్లాయిడ్ వుమెన్ అసోసియేషన్), ఏఐసిసిటియు, ఎల్పిఎఫ్, యుటియుసి, మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు, అనేక స్వతంత్ర కార్మిక సంఘాలూ, ఉద్యోగుల సంఘాలు నిర్ణయించాయి. బిఎస్ఎన్ఎల్లో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఎన్ఎఫ్ టిఈ, బిఎస్ఎన్ఎల్ మజ్దూర్ సంఘ్, టిఈపియు- ఈ నాలుగు యూనియన్లు కూడా ఈ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించాయి. 24.12.2018న బిఎస్ఎన్ఎల్ సిఎండికి సమ్మె నోటీసును ఇచ్చాయి. మన సర్కిల్లో బిఎస్ఎన్ఎల్ ఏటిఎం కలసి వస్తున్నది.

***డిమాండ్స్***

1. ధరల పెరుగుదలను ఆపాలి- ఇందుకోసం ప్రజాపంపిణీ వ్యవస్థని సార్వత్రికం చేయాలి మరియు సరుకుల వ్యాపారంలో ఊహాజనిత వ్యాపారాన్ని నిషేధించాలి.
2. ఉద్యోగిత పెరిగేందుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలి. తద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించాలి.
3. ఎటువంటి మినహాయింపులు లేకుండా కార్మిక చట్టాలను ఖచ్చితముగా అమలుచేయాలి. ఉల్లంఘించిన యాజమాన్యాలను కఠినముగా శిక్షించాలి.
4. కార్మిక హక్కులు రద్దు చేసేందుకు కార్మిక చట్టాలకు తలపెట్టిన సవరణలను విరమించాలి.
5. కార్మికులందరికి సామాజిక భద్రత, అందుకు తగిన నిధుల కేటాయింపు.
6. కనీస వేతనం రూ. 18000కు తగ్గకూడదు. ధరల పెరుగుదలకి అనుగుణముగా దీనిని పెంచాలి.
7. సమస్త రంగాల కార్మికులు అందరికీ కనీస పెన్షన్ రూ. 3000 ఇవ్వాలి, పెన్షన్కు భద్రత కల్పించాలి.
8. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల డిజిన్వెస్టుమెంటు, మరియు వ్యూహాత్మక అమ్మకం పేరుతో జరుగుతున్న ప్రైవేటీకరణ ఆపాలి.
9. శాశ్వత పనికి కాంట్రాక్టు వర్కర్లను నియమించరాదు. వారిని రెగ్యులరైజ్ చేయాలి. కాంట్రాక్టు వర్కర్లకు రెగ్యులర్ వర్కర్లతో సమాన వేతనం ఇవ్వాలి.
10. బోనస్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీలపై వున్న అన్ని రకాల సీలింగులను రద్దు చేయాలి. గ్రాట్యుటిని పెంచాలి.

11. అప్లికేషన్ పెట్టిన 45 రోజులలోగా ట్రేడ్ యూనియన్‌ను రిజిస్టర్ చేయాలి. ఐఎల్ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) కన్వెన్షన్ 87, 98లను ప్రభుత్వము వెంటనే ఆమోదించాలి.

12. రైల్వే, ఇన్సూరెన్సు, డిఫెన్సు, పెన్షన్ వంటి కీలక రంగాలలో ఎఫ్‌డిఐలను అనుమతించవద్దు.

ఈ డిమాండ్స్ అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులకు సంబంధించిన డిమాండ్స్. 1991లో పి.వి. నరసింహారావు ప్రభుత్వము సరళీకృత ఆర్థిక విధానాలను ప్రకటించిన తరువాత ఈ విధానాలకు వ్యతిరేకముగా ఇప్పటివరకు దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలు 17 జరిగాయి. ఇప్పుడు 2019 జనవరి 8,9 తేదీలలో జరిగే సార్వత్రిక సమ్మె 18వ సార్వత్రిక సమ్మె. బిఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటుపరం కాకుండా ఇప్పటివరకు మనము కాపాడుకోగలిగామంటే అందుకు రెండు కారణాలున్నాయి. మొదటిది బిఎస్ఎన్ఎల్‌లో నాన్-ఎగ్జిక్యూటివ్సు మరియు ఎగ్జిక్యూటివ్సు అందరూ కలిసి చేస్తున్న ఐక్యపోరాటాలు. రెండవ కారణం ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకముగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలు. కాబట్టి ఈ సార్వత్రిక సమ్మెలు బలపడటం, కార్మికవర్గంతో పాటు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఈ సమ్మెలలో పాల్గొనటం అవసరం. అలా అయితేనే మనం బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోగలం. ఈ విషయాలన్నింటిని దృష్టిలో వుంచుకుని ఈ రెండు రోజుల దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఏయుఏబి పిలుపునసరించి అన్ని జిల్లాలలో సమైక్య జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించి వేతన సవరణ తదితర 5 డిమాండ్స్ పై 3.12.2018 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మె వాయిదా వేయటానికి గల కారణాలను, డిఓటి సెక్రెటరీ మరియు మంత్రిగారితో జరిగిన సమావేశాలలో సాధించిన పురోగతిని వివరించేందుకు 26.12.2018 నుండి 29.12.2018 వరకు అన్ని జిల్లాలలో సంయుక్త జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించాలి. ఈ సమావేశం జరిగిన తరువాతి రోజు నుండి అన్ని జిల్లాలలో జనవరి 8, 9 తేదీలలో జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరూ పాల్గొనే విధముగా ఉధృతమయిన ప్రచారాన్ని సమైక్యముగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**కార్మిక వర్గ ఐక్యత వర్ధిల్లాలి!**

**ప్రయివేటీకరణ విధానాలు నశించాలి!!**

**కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి!!!**

అభినందనలతో

(Ch. Chandrasekhara Rao)
CS, NFTE, AP.

(P. ASOKABABU)
CS BSNLEU

CS ATM BSNL